RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 205 మంగళవారం మే 20 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH




# బెదిరింపుల బెంబేలు

## మంత్రి మనిషి అంటూ మధ్యవర్తులతో.....

అక్రమ వసూళ్ళ లో పిఎచ్ డి చేసిన ఖమ్మం రూరల్ ఏస్ఆర్ఓ...?
ఖమ్మం జిల్లాలో అక్రమ వసూళ్ళకి పుట్టిల్లుగా ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం విరజీల్ళుతుంది అని జిల్లాలో గుసగుసలు...?
తనకి ఆ కార్యాలయంలో జరిగే అక్రమ వసూళ్ళ గురించి ఏమి తెలవదు కాని మంత్రి మనిషి అంటూ మధ్య వర్థులతో బెదిరింపులు బేంబెళులు...?
ఒక చేతితో చేసిన మంచి ఇంకో చేతికి తెలవకూడదు అంటారు పెద్దలు కాని ఇక్కడ అక్రమ వసూళ్లు తన కంటి ముందే జరిగిన నాకు ఏంటి సంబంధం అంటున్న సబ్ రిజిస్టర్...?
ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం లో పిండి కొద్ది రొట్టి అన్నట్లుగా ఫైల్ ని బట్టి రేటు ఫిక్స్ చేసినట్లుగా విశ్వసనీయ సమాచారం...?
ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ కి అక్రమ వసూళ్ళ లో పి ఎచ్ డి చేసినట్లుగా అవార్డు ఇవ్వవచ్చు అని స్థానికులలో గుసగుసలు...?
ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేతివాటం అధికంగా ఉంటుందని జిల్లా వాసులు పేర్కొంటున్నారు...?

స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం 3 మే 20 (మనప్రజాప్రతినిధి దినపత్రిక):ఖమ్మం జిల్లాలో అక్రమ వసూళ్ళకి పుట్టిల్లుగా రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం విరజీళు ళ్ళతుంది అని జిల్లాలో గుసగుసలు.ఒక చేతితో చేసిన మంచి ఇంకో చేతికి తెలవకూడదు అంటారు పెద్దలు కాని ఇక్కడ అక్రమ వసూళ్లు తన కంటి ముందే జరిగిన నాకు ఏంటి సంబంధం అంటున్న సబ్ రిజిస్టర్. రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం లో పిండి కొద్ది రొట్టి అన్నట్లుగా ఫైల్ ని బట్టి రేటు ఫిక్స్ చేసినట్లుగా విశ్వసనీయ సమాచారం. ఖమ్మం జిల్లాలో రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ వసూళ్లకు అడ్డాగా మారింది. ఏ పని జరగాలన్నా అధికారులకు డబ్బులు ఇవ్వాల్సిందే. ప్రతి రిజిస్ట్రేషన్ కు రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చేతులు తడపందే పనులు కావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అది ఒక ప్రభుత్వ కార్యాలయం.. అక్కడ అంతా పైసా వసూల్ రాజ్యం నడుస్తుంది. పైసలుంటే చాలు నిబంధనలు పక్కన పెట్టేస్తారు. అంతా అడ్డదిడ్డంగా పనిచేసేస్తారు. డబ్బులు ఇస్తే ఎంతటి తప్పుడు 7

RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 01 సంచిక 441 మంగళవారం 20 మే 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## డిక్లరేషన్లు తప్పు...
## డెడికేషన్ లేదు..



**బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేదు..ఇప్పుడు తెరమీదకు కొత్త డిక్లరేషన్**

**చెంచు ఉద్యమ నేతలను నిర్బంధించడం ప్రజా పాలనా ?**

**ఒక సారి రాష్ట్రం దివాలా అంటరు...ఇప్పడు నెంబర్ వన్ అంట**

**మాజీ మంత్రి హరీష్ రావు**

ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్పు.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట డంబాచారమని సెటైర్ వేశారు

## పరిహారం కాదు.. ప్రాణనష్టం నివారించండి



**అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ ప్రమాదాలు అరికట్టడంలో లేదు**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

2



# రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు

**ప్రతి రైతుకు నెలకు 3 వేల నుంచి 5 వేల ఆదాయం**

**నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం**

**పన్నుల సేకరణలో తెలంగాణ ప్రథమ స్థానం**

**దేశానికి స్వేచ్ఛనిచ్చేందే కాంగ్రెస్**

**10 అంశాలతో నల్లమల డిక్లరేషన్: సీఎం రేవంత్ రెడ్డి**

> అడవిలో పుట్టి అడివిలో పెరిగి అడవినే జీవనాధారం చేసుకుని బతుకుతున్న గిరిజనుల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచడానికి ఆలోచన చేసి ఆర్.ఓ.ఎఫ్ఆర్ చట్టం ద్వారా భూ పట్టాలు ఇచ్చిన గిరిజన రైతులు పంటలు పండించుకోవడానికి ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం పథకాన్ని తీసుకొచ్చింది. అందులో భాగంగా గిరిజన రైతులకు సౌర శక్తి విద్యుత్ సౌకర్యం అందించడంతో పాటు డ్రిప్ ఇరిగేషన్ ఉద్యాన వన పంటలకు కావలసిన మొక్కలు ఇవ్వడం, ఆ పంటల నుండి ఆదాయం వచ్చేంత వరకు అదనపు ఆదాయం కల్పించడానికి అంతర పంటలకు సౌకర్యం కల్పిస్తూ గిరిజనుల ఉన్నతి కోసం ప్రభుత్వం సహకరిస్తుంది. ఏ రాష్ట్రంలో కూడా సాగునీటి వసతి కల్పించే విధంగా పథకాలను తీసుకురాలేదని, దేశంలోనే మొట్ట మొదటి సారిగా తెలంగాణ ప్రభుత్వం ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టంలో పేర్కొన్న విధంగా ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రవేశ పెట్టి దేశానికి రోల్ మోడల్‌గా నిలుపుతాం
>
> సీఎం రేవంత్ రెడ్డి

నాగర్‌కర్నూల్: రాష్ట్ర ప్రభుత్వం మరో పథకానికి శ్రీకారం చుట్టింది. పోడు భూములను వ్యవసాయ యోగ్యంగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం గిరిజన సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రైతులకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి రైతులకు 5, 7.5 హెచ్‌పీ పంపుసెట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అచ్చంపేటను మోడల్ నియోజకవర్గంగా మారుస్తామని, కరెంట్ పంపుసెట్లు తీసేసి సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.సోలార్ నుంచి ప్రతి రైతుకు నెలకు 3 వేల నుంచి 5 వేల ఆదాయం ఉండాలని, అచ్చంపేట నియోజకవర్గంలో వంద రోజుల్లో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు సోలార్ పంప్‌సెట్లు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజనులకు ఇచ్చిన భూముల్లో సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించిన సీఎం, ప్రయోగాత్మక ప్రాజెక్టుకు ఐఏఎస్‌ను ప్రత్యేకాధికారిగా నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. కేంద్రంలో ప్రతిపక్షం ఉన్నా మనల్ని అభినందించాల్సిందే రేవంత్ రెడ్డి అన్నారు. పన్నుల సేకరణలో కూడా తెలంగాణ ప్రథమ స్థానంలో

మిగతా 2లో

## 29న రాష్ట్రానికి నైరుతి రాక



**ద్రోణి ప్రభావంతో 4 రోజులు వానలు**

**నాలుగు రోజుల్లో కేరళను తాకనున్న రుతుపవనాలు**

**వాతావరణ శాఖ వెల్లడి**

2

## అగ్నిప్రమాద ఘటనపై నివేదిక ఇవ్వండి




**సుమోటోగా కేసు విచారణకు ఆదేశించిన హెచ్ఆర్‌సీ కమిషన్ ఛైర్మన్**

**జూన్ 30 లోగా నివేదిక సమర్పించాలని సీఎస్‌కు ఆదేశాలు**

2

## అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ పుష్కరాలపై లేదా..

**పుష్కరాల నిర్వహణలో ప్రభుత్వం విఫలం**

**భక్తులకు ఆతిథ్యం ఇవ్వలేకపోతున్న సర్కార్**

**రూ. 35 కోట్ల నిధులు ఏ మూలకు సరిపోతాయి**

**కేంద్రమంత్రి బండి సంజయ్**

2



## బెంగళూరు అతలాకుతలం

**48 గంటలుగా దంచికొడుతున్న వానలు**

**నీట మునిగిన టెక్ నగరం..**

**ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు...**

**ఇబ్బందుల్లో జనం**

**ఆఫీసులు బంద్..**

**జేసీబీలో ఎమ్మెల్యే పర్యటన..**



దేశవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా, టెక్ నగరం బెంగళూరును భారీ వర్షం ముంచెత్తింది. ఆదివారం రాత్రి సోమవారం తెల్లవారుజామున మధ్య కుండపోత వర్షం కురిసింది. దాదాపు ఆరు గంటలకుపైగా ఏకధాటిగా కురిసిన కుండపోత వర్షానికి నగరం మొత్తం నీట మునిగింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. అనేక ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరింది. ప్రధాన రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి.

2

## సీబీఐ కోర్టు తీర్పును కొట్టేయండి

**బెయిల్ ఇచ్చేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయండి**

**హైకోర్టులో గాలి జనార్దన్ రెడ్డి, తదితరుల అప్పీల్**



2

మన ప్రజాప్రతినిధి
మంగళవారం 20-05-2025

## అందాల పోటీలపై ఉన్న శ్రద్ద పుష్కరాలపై లేదా..

హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ సరస్వతి పుష్కరాల నిర్వహణపై లేకుండా పోయిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35కోట్లు మాత్రమే కేటాయించారని, ఆ నిధులు ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి రేవంత్ ప్రభుత్వం సరైన ఆతిథ్యం ఇవ్వలేకపోతోందని అసహనం వ్యక్తం చేశారు. పుష్కరాల నిర్వహణలో రేవంత్ ప్రభుత్వం విఫలమవుతోందని బండి సంజయ్ విమర్శలు చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఉండి ఉంటే దక్షిణాది మొత్తానికి సరస్వతి పుష్కరాలను పండుగగా నిర్వహించే వాళ్లమని చెప్పుకొచ్చారు బండి సంజయ్. అందాల పోటీలను నిర్వహించడానికి అభ్యంతరం లేదని... కానీ ఆధ్యాత్మిక పుష్కరాలను పట్టించుకోకపోవడం సరికాదని అన్నారు. సరస్వతి పుష్కరాలు నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. ఇంత పెద్దఎత్తున జరుగుతున్న పుష్కర పండగకు ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ. 35 కోట్లు ఎలా సరిపోతాయని నిలదీశారు. అందాల పోటీలకు రూ.300 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం ఆధ్యాత్మికతకు రూ. 35 కోట్లు వెచ్చించడమెంటని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.కేంద్రమంత్రి బండి సంజయ్ తన సతీమణి అపర్ణతో కలిసి సోమవారం మధ్యాహ్నం కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పోలీస్ వందనాన్ని స్వీకరించారు.

అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య కేంద్రమంత్రి దంపతులు పుష్కర స్నానాన్ని ఆచరించారు. అక్కడి నుంచి నేరుగా శ్రీకాళేశ్వర ముక్తేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. బండి సంజయ్ దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. అంతకుముందు పుష్కరఘాట్ వద్ద, ఆ తర్వాత కాళేశ్వరస్వామి ఆలయం వద్ద మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు.

## డిక్లరేషన్లు తప్ప డెడికేషన్ లేదు..

హైదరాబాద్: తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టుకున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బందించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టుకున్న ఆవేశం తప్ప, కంటెంట్ లేదు, కాంటెస్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవాటైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటున్నారని డబ్బా కొట్టుకున్నడని చెప్పారు.అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటున్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటున్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టుకుంటున్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటున్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటుతున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నరని తెలిపారు. రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నల అనగలడని హరీశ్‌రావు సెటైర్ వేశారు. ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటున్నారని తుపాకీ రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడని అన్నారు. దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటున్న పెట్టుబడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉందన్నారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుందని మండిపడ్డారు. గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు. నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు అన్నారు. రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెల్లులు కూడా నివ్వెరపోతున్నాయని విమర్శించారు.

## పరిహారం కాదు..ప్రాణనష్టం నివారించండి

హైదరాబాద్: అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ.. మౌలిక వసతుల కల్పనపై పెడితే బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు, ఫైరింజన్‌లో నీళ్లు ఉంటే గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో ప్రాణనష్టం తప్పదేని అన్నారు. ఫైర్ బ్రిగేడ్‌కు సరైన మాస్కులు లేకపోవడంతో వాళ్లు లోపలికి వెళ్లి బాధితులను కాపాడుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 125 సంవత్సరాల నుంచి చార్మినార్ దగ్గర ఉంటున్న అగర్వాల్ కుటుంబంలో 17 మంది చనిపోవడం హైదరాబాద్ చరిత్రలోనే విషాదకరమని అన్నారు. బాధిత కుటుంబసభ్యులకు రూ.25లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

గుల్జార్ హౌస్ అగ్నిప్రమాదం విషయంలో బాధిత కుటుంబ సభ్యులు ఎవర్నీ నిందించడం లేదని కేటీఆర్ అన్నారు. కానీ వారు కొన్ని విషయాలను మాత్రం చెప్పారని తెలిపారు. ఫైర్ బ్రిగెడ్లు నీళు ,, సరైన మాస్కులు లేకుండా లోపలికి వచ్చారని, సరైన మాస్కులే లేకపోవడంతో వారు లోపలికి వెళ్లలేకపోయారని తెలిపారు. అంబులెన్స్‌ల్లో కూడా ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు లేకపోవడం దారుణమని మండిపడ్డారు. ఫైరింజన్, అంబులెన్స్‌లో కనీస సదుపాయాలు ఉంటే కొన్ని ప్రాణాలు అయితే బతికేవని బాధిత కుటుంబసభ్యులు అంటున్నారు. తమకు జరిగిన నష్టం రాబోయే రోజుల్లో ఎవరికీ జరగకూడదని వారు కోరుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఎవరు చనిపోకుండా చూడమని కోరామన్నారు.తాను రాజకీయం చేయడానికి రాలేదని.. ఎవరినీ విమర్శించడం లేదని కేటీఆర్ తెలిపారు.కానీ ఎండాకాలం వచ్చిందంటే మున్సిపల్ శాఖ మంత్రి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన చర్యల మీద రివ్యూ సమావేశం పెట్టుకోవాలని సూచించారు. పాతబస్తీ అత్యధిక జనసాంద్రత ఉన్న ప్రదేశం. ఏదైనా ప్రమాదం జరిగితే ఫైరింజన్లు, అంబులెన్స్ లు రావడానికి కూడా వీలుకాలేదని అన్నారు. అధికారులకు నిరంతరం ట్రైనింగ్ ఇవ్వాలని.. తరుచుగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలన్నారు. కానీ ఇవేవి జరగలేదని.. ఇది మంచిది కాదని చెప్పారు. అంబులెన్స్‌లు వచ్చినయి కాని అందులో ఆక్సిజన్ సిలిండర్లు, మాస్కులు లేకపోవడంతోనే ఎక్కువ ప్రాణ నష్టం జరిగిందని తెలిపారు. ఎనిమిది మంది చిన్నారులు తమ కళ్లముందే చనిపోయారని చెబుతున్నారని అన్నారు.ప్రాణాలు పోయిన తర్వాత నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం జరగకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ ఇలాంటి వాటిపై కూడా పెట్టాలని.. అందాల పోటీలపై పెట్టే ఖర్చు ఇలాంటి సందర్భాల్లో ఉండాల్సిన మౌలిక సదుపాయాలపై పెట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి దగ్గరనే హెూం, మున్సిపల్ శాఖలు ఉన్నాయని గుర్తుచేశారు. సంఘటన స్థలం దగ్గరికి రేవంత్ రెడ్డి వస్తే బాగుండేదని అన్నారు. ఐదు లక్షల నష్టపరిహారం సరిపోదని.. ఇంటికి, వ్యాపారానికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు.. 125 సంవత్సరాల నుంచి హైదరాబాద్‌లో ఉంటున్న అగర్వాల్ కుటుంబం మళ్లీ తమ వ్యాపారం ప్రారంభించు కోవ డానికి ప్రభుత్వం సహకరించాలన్నారు. బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరపున కూడా ఆదుకునే ప్రయత్నం చేస్తాము. రాజకీయం చేయడానికి రాలేదు. ఇలాంటి కడుపు కోత ఇంకెవరికి రాకూడదని వచ్చాను. ప్రభుత్వం మానవత్వంతో స్పందించాలని కోరారు.

## 29న రాష్ట్రానికి నైరుతి రాక

హైదరాబాద్, మే 19 : నైరుతి రుతుపవనాలు అనుకున్న దానికంటే అధిక వేగంతో కదులుతున్నాయని వాతావరణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇదే వేగం కొనసాగితే ఈనెల 24న కేరళను తాకే అవకాశాలున్నాయని పేర్కొన్నది. సాధారణం (జూన్1) కంటే ముందుగా 27నాటికి రుతుపవనాలు కేరళను పలకరిస్తాయని వాతావరణశాఖ అంచనా వేసిన విషయం తెలిసిందే. పరిస్థితులు అనుకూలంగా మారడంతో వాటి గమనం వేగంగా ఉన్నదని, 26న రాయలసీమ, 29న తెలంగాణ, కోస్తాంధ్రలోకి ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు అండమాన్, నికోబార్ దీవులను పూర్తిగా విస్తరించాయని తెలిపింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో వచ్చే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొన్నది. తూర్పు మధ్య అరేబియా సముద్రంలో కర్ణాటక తీరంలో బుధవారం ఉపరితల ఆవర్తనం ఏర్పడనున్నదని, ఇది గురువారం నాటికి అల్పపీడనంగా మారి మరింత బలపడుతుందని అంచనా వేసినట్టు తెలిపింది. సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అకడకడ భారీ వర్షాలు కురిసినట్టు వెల్లడించింది. అత్యధికంగా నారాయణపేట జిల్లా మక్తల్‌లో 7.81 సెం.మీ, నర్వలో 6.30 సెం.మీ, మగ్నూర్‌లో 4.80 సెం.మీ, మరికల్‌లో 3.41 సెం.మీ, ధన్వాడలో 3.20 సెం.మీ, జోగులాంబ-గద్వాల జిల్లా రాజోలిలో 4.89 సెం.మీ, మనోపాడ్‌లో 4.48 సెం.మీ, వడ్డేపల్లిలో 3.31 సెం.మీ, కల్లూర్‌లో 3.24 సెం.మీ, రంగారెడ్డి జిల్లా నందిగాంలో 3.20 సెం.మీ వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే మంగళ, గురు, శుక్రవారాల్లో కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్టు తెలిపింది. కాగా, సోమవారం 13జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కాగా, నిర్మల్ జిల్లా సారంగపూర్‌లో 41.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు వాతావరణ శాఖ పేర్కొన్నది.

## అగ్నిప్రమాద ఘటనపై నివేదిక ఇవ్వండి

హైదరాబాద్‌లోని పాతబస్తీ గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై తెలంగాణ హ్యుమన్ రైట్స్ కమిషన్ స్పందించింది. ఘటనను సుమోటోగా స్వీకరించిన హెచ్‌ఆర్‌సీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కేసును విచారణ చేయడానికి తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించారు. భవన భద్రత, విద్యుత్ నిర్వహణపై ప్రముఖ వార్తా పత్రికలు, మీడియాలో కథనాలు రావడంతో కమిషన్ స్పందించింది.అగ్ని ప్రమాద ఘటనలో 17 మంది(8 మంది చిన్నారులు, ఐదుగురు మహిళలు, నలుగురు పురుషులు) మృతి చెందడంపై జూన్ 30వ తేదీ లోగా రిపోర్ట్ సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తోపాటు అగ్నిమాపక డెరెక్టర్ జనరల్, టీజీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లు, హైదరాబాద్ పోలీసు కమిషనర్?లకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. చార్మినార్ పరిధిలో ఆదివారం(మే 18న) గుల్జార్‌హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 17 మంది మరణించిన సంగతి తెలిసిందే.

## సీబీఐ కోర్టు తీర్పును కొట్టేయండి

హైదరాబాద్, మే 19 : ఓబులాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) కేసులో సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని కోరుతూ దోషులుగా తేలిన మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి, ఇతర నిందితులు సోమవారం హైకోర్టును ఆశ్రయించారు. ఆ కోర్టు ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేసి తమకు బెయిల్ మంజూరు చేసేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఏ1 శ్రీనివాసరెడ్డితో పాటు ఏ2 మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి, ఏ3 వీడీ రాజగోపాల్, ఏ4 ఓబులాపురం మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, ఏ7 అలీ ఖాన్‌లను కోర్టు దోషులుగా తేల్చింది. ఓఎంసీ కంపెనీకి జరిమానా.. నిందితులకు ఏడేళ్ల పాటు శిక్షను విధించింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐఏఎస్ కృపానందలకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలను లేనందున వారిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ పిటిషన్లు ఈనెల 21న హైకోర్టు వెకేషన్ బెంచ్ ఎదుట విచారణకు రానున్నాయి.

## హైడ్రాలో డ్రైవర్ పోస్టులు

### హైడ్రాలో డ్రైవర్ పోస్టుల కోసం 200 ఖాళీలతో ప్రకటన భారీగా తరలివచ్చిన అభ్యర్థులు

### పోలీసు కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షలో కొద్దిలోనే ఉద్యోగం కోల్పోయిన వారికి మత్రమే అవకాశమని వెల్లడి

హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)లో డ్రైవర్లుగా చేరేందుకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యువత హైదరాబాద్?లోని హైడ్రా ఆఫీసుకు తరలివచ్చింది. ఔట్ సోర్సింగ్ విధానంలో 200 డ్రైవర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవల హైడ్రా పత్రికా ప్రకటనను జారీ చేసింది. 19వ తేదీ నుంచి రెండు రోజులపాటు దరఖాస్తులు స్వీకరిస్తామని హైడ్రా అధికార వర్గాలు పేర్కొన్నాయి. అయితే 2022-23 ఏడాదికి పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల్లో స్వల్ప మార్కులతో ఉద్యోగం కోల్పోయిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని వెల్లడించింది. దీంతో వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో యువత హైడ్రా సూచించిన కార్యాలయానికి చేరుకొని దరఖాస్తులు సమర్పించారు. రాష్ట్ర పోలీసు రిక్రూట్ మెంట్ తుది ఫలితాల నివేదిక ఆధారంగా అందులో పేర్లు మ్యాచ్? అయిన వారి దరఖాస్తులను మాత్రమే హైడ్రా సిబ్బంది స్వీకరించారు. ఇప్పటికే 200 మంది అభ్యర్థులను డీఆర్ఎఫ్ (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్)లోకి తీసుకున్న హైడ్రా మరో 200 మందిని తీసుకునేందుకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన వీడియోను ఈటీవీ భారత్ చిత్రీకరించింది.

## "రైతులకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా ఇస్తాం

ఉందని, పాలమూరు వాసులకు పాలన చేతకాదన్నారని, స్వేచ్ఛను దేశానికిచ్చేందే కాంగ్రెస్ అని అన్నారు. అందరికీ భూమలిచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది కాంగ్రెస్ నినాదని, ప్రతి ఆదివాసి గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని, పాసు పుస్తకం చూసినప్పుడల్లా కాంగ్రెస్ గుర్తుకొస్తుందని వెల్లడించారు.

# దళిత రత్న అవార్డు

## ఎడవెల్లి మధు బాబు కు

పెన్ పహాడ్ మే 19మనప్రజాప్రతినిధి:పెన్ పహాడ్ మండలంలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన ఎడవెల్లి మధు బాబు దళిత హక్కులు, ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు.ఎడవెల్లి మధు బాబు గత కొన్ని సంవత్సరాలుగా దళిత, బీసీ, ఎస్.సీ, ఎస్.టి, మైనార్టీ హక్కుల కోసం, అలాగే పేదల సంక్షేమం కోసం నిరంతర పోరాటం చేస్తున్నారు.



ఆయన సేవలను, కృషిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుతో సత్కరించింది.ఈ అవార్డును డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు సికింద్రాబాద్ పారడైజ్ లోని క్లాసిక్ గార్డెన్లో ఎడవెల్లి మధు బాబుకు అందించారు. ఆ సందర్భంగా ఎడవెల్లి మధు బాబు మాట్లాడుతూ ఈ అవార్డు నా పట్ల మాత్రమే కాదు, ప్రతి పేద, మైనార్టీ, దళితుల హక్కుల కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికి గౌరవమని భావిస్తున్నాను రాబోయే రోజులలో మహనీయుల బాటలో నడుస్తూ ఇంకా ఎన్నో గొప్ప కార్యక్రమాలు ఉద్యమాలు చేస్తానని అన్నారు. ఎడవల్లి మధుబాబు పోరాటానికి ఒక గుర్తింపు అని పలువురు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# దేవన్నపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో

## బడిబాట కార్యక్రమం





మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ దేవన్నపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలసి బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీందర్ హాజరై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం పాఠశాలలో 10 వ తరగతి ఉత్తీర్ణత లో మండల టాపర్ గా నిలచిన విద్యార్థినీ వి. శ్రావ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది మహిళలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 86 వినతులు



మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు అందించిన వినతులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 86 వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ ఆ సమస్యలపై పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సిపిఓ సత్య నారాయణరెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు ఎల్లప్పుడూ అండగా




మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 19 మే : బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో 500 పేదింటి కుటుంబాల ఆడపడుచులకు పెళ్లిలకు మంచాలను అందజేసినందుకు సన్మానం చేసిన ఆడపడుచులు.ఈ సందర్భంగా మాట్లాడతూ మండల ఆడబిడ్డల వివాహాలకు కల్యాణ కానుకగా నిన్నటి వరకు 500 పెళ్ళి లకు 60 లక్షల రూపాయల మంచాలను ఇవ్వడం చాలా సంతోషంగా వుందన్నారు. అన్ని గ్రామాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఎల్లప్పుడూ సహాయం చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమం లో మహిళలు సేవా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.అధికారులు నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షణ చేయాలి.లికొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఖమ్మం పైలెట్ గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఇండ్ల లబ్ధిదారులతో నిర్మాణంలో సాదకబాదకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం కావాలి, ఇసుక, మట్టి అందుతుందా అడిగి తెలుసుకున్నారు. సిమెంట్, స్టీల్ తదితర సామాగ్రి గ్రూప్ గా ఏర్పడి, ఒకేచోట కొంటె తక్కువ ధరకు దొరుకుతుందని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 20 మండలాల నుండి ఒక్కో గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. పైలట్ గ్రామాల్లో 875 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ అన్నారు.మంజూరు ఇండ్లలో 568 ఇండ్లు పునాదుల స్థాయి, 442 బేస్మెంట్ పూర్తి, 70 ఇండ్లు రూఫ్ స్థాయి, 5 స్లాబ్ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. 420 మందికి చెల్లింపులు చేసినట్లు కలెక్టర్ అన్నారు.పునాది పూర్తయిన తర్వాత రూ. లక్ష, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. 1.25 లక్షలు, స్లాబ్ దశలో రూ. 1.75 లక్షలు, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత రూ. లక్ష లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తామని కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా డబ్బు ఇప్పించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. చిన్నగోపతి గ్రామంలో 52 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 43 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించినట్లు తెలిపారు. 5 ఇండ్లు రూఫ్ స్థాయి, 10 ఇండ్లు లేంటల్ స్థాయి, మిగతావి బేస్మెంట్ స్థాయిలో ఉన్నాయన్నారు. అధికారులు ఇండ్ల పురోగతిని నిరంతర పర్యవేక్షణ చేయాలని, లబ్ధిదారులకు ప్రతి దశలో ప్రభుత్వం నుండి సహకారం అందించాలని, తక్కువ ధరలో నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా సలహాలు, సహకారం అందించాలని అన్నారు.



ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఇంచార్జ్ తహసీల్దార్ రాము, హౌజింగ్ డిఇ పి. సాయిరాం రెడ్డి, ఏఇ ఉమామహేశ్వర రావు, చిన్నగోపతి పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు సతీమణి సర్జరీ సక్సెస్!





వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 19 : మల్లూరు సతీమణి ను పరామర్శించిన సీపీఎం,సీఐటీయూ జిల్లా కార్యదర్శులుపరామర్శించిన టి.డబ్ల్యూ.జె.ఎఫ్.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎట్టకేలకు ఖమ్మం జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు,వేంసూరు మండల కార్యదర్శి,టి. డబ్ల్యూ.జె.ఎఫ్ జిల్లా కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ఈ నెల 11 న ప్రమాదవశాత్తూ కిందపడగా ఆమె ఎడమ కాలుకు మడమ వెనుక భాగంలో ఫ్యాక్చర్ అయిన విషయం పాఠకులకు విదితమే.అంతే కాకుండా మెరుగైన వైద్యం చేయించే స్థితి లేక ఇంటికే పరిమితం అయిన సంగతి తెలిసిందే. ఈ నెల 18 న మెరుగైన వైద్యం కోసం ఖమ్మం నగరంలోని శివ ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో జాయిన్ అవగా సోమవారం 19 వ తేదీ ఉదయం ఆర్థోపెడిక్ సర్జన్ నంబూరు సునీల్ చాకచక్యంగా శస్త్ర చికిత్స చేసి సర్జరీ ను సక్సెస్ చేశారు.అనంతరం నంబూరు కు మల్లూరు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.అట్టి విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు,మధిర డివిజన్ సీపీఎం కార్యదర్శి మడిపల్లి గోపాలరావు లు వెంకటేశ్వరి ను పరామర్శించి ఎర్రజెండా అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు.ఎటువంటి సమస్య వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.అనంతరం టి. డబ్ల్యూ.జె.ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లా కొండలరావు,కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి లు పరామర్శించారు.వారితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి అంజయ్య,నాయకులు సయ్యద్ ఖదీర్,దువ్వా సాగర్ లు పాల్గొన్నారు.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి...

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :ఖమ్మం ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జీలను స్వీకరించారు.ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన 7వ తరగతి చదువుతున్న వి. దివ్య, తనకు బోనకల్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామానికి చెందిన షేక్ ఉద్దండు సాహెబ్ తమ ఇంటి నుండి ఊర్లోకి వెళ్లకుండా అడ్డంగా కంచె కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డివిజనల్ పంచాయతీ అధికారికి రాస్తూ విచారించి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం నగరానికి చెందిన సింగాల నాగమణి తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌజింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం బీకే బజార్ కు చెందిన ఏ. శ్రీ లక్ష్మి తనకు ఎవరూ లేరని అనాధగా ఒంటరిగా జీవిస్తున్నానని, తనకు ఉపాధి కల్పించాలని, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర కళ్యాణం




మన ప్రజా ప్రతినిధి తేదీ 19/05/2025 సోమవారం :నాగారం మండలం వర్ధమానుకోట గ్రామములోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 30 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి - శ్రీ మాత గోవిందమాంభ ల కళ్యాణం డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ తంతును పౌరోహితులు శ్రీ గణేష్ శర్మ నిర్వహించారు . సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర ం గోవిందమాంభ లఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం 900 మంది కి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.పోతులూరి వీరబ్రహ్మేంద్ర ం గోవిందమాంభ స్వామివార్లను గ్రామములో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమములో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజుచామంతి నరేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు దేవాలయ చైర్మన్ మేడోజు పోతులురాచారి ఆకుల వెంకటయ్య బొల్లు వీరయ్య మేడోజు రామబ్రహ్మం మేడోజు ఆంజనేయులు ఆకుల శ్రీనివాస్ మామిడి సత్యనారాయణ మేడోజు పోతులూరాచారి బుర్రకథ బృందం సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి..



మనప్రజాప్రతినిధి// తిరుమలగిరి: కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సారధి పీడిత ప్రజల ప్రియతమ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో యువత మతోన్మోదానికి వ్యతిరేకంగా పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాడాలని పిలుపు ఇచ్చారు బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర ఉద్యమంలో కామ్రేడ్ సుందరయ్య గాంధీజీ పిలుపును అందుకొని పాల్గొన్నారు అని, నైజాం దేశముకుల జాగీర్దార్ల పీడనకు వ్యతిరేకంగా వెట్టి చాకిరీ రద్దుకై కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని కామ్రేడ్ సుందరయ్య పర్యవేక్షిస్తూ ముందుండి నడిపించారని పేర్కొన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి తన యావదాస్తిని పేదలకు పార్టీ కోసం త్యాగం చేసిన ధన్యజీవి సుందరయ్య అని తన జీవితాంతం దళితుల పీడుతుల వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం పోరాడినారని తెలిపారు. నేడు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సుందరయ్య చూపిన సిద్ధాంత పటిమతో ఎదుర్కోవాలని సుందరయ్య స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలు యువత పోరాడాలని సుందరయ్య ఆదర్శాలను పునికిపుచ్చుకొని వారి ఆశయ సాధనకు అంకితం కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య చిత్తలూరు సోమయ్య ఓనం సోమయ్య నాయకులు కొత్తగట్టు మల్లయ్య నిర్మాలయాకయ్య పరిమిరాల సోమయ్య పనమటి నగేష్, పానుగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పథకం..
## ప్రజల ఆరోగ్యానికి ఒక వరం




మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లాచేగుంట మే 19 :దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఒక వరం లాంటిదని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు, పట్టణంలో కేంద్రం ఉన్నటువంటి ఆర్ బి గెస్ట్ హౌస్ లో మండలానికి చెందిన 11మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా,ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి 5 లక్షల రూపాయలు ఇస్తే ఈ ప్రజల కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్ష రూపాయలు పెంచడం జరిగిందని, పేదవాడు కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటే ఆర్థిక ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతోనే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి 10 లక్షల వరకు సహాయం పెంచారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మాసాయిపేట్ శ్రీనివాస్ , మాజీ ఫ్యాక్స్ చైర్మన్ వెంగళరావు, జనరల్ సెక్రెటరీ మహేష్, ఓ బీసీ అధ్యక్షులు ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు పకీర్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, ఫిషర్ అధ్యక్షులు సోమా వెంకటేష్, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, సాయి కుమార్ గౌడ్, సంద్రుగు శ్రీకాంత్, పూర్రా ఆగం, జింక శ్రీనివాస్, వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం



మన ప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా:మెదక్ కలెక్టర్ కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకు జిల్లా హెడ్ క్వార్టర్ లో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని నాలుగు దళిత సంఘాలకు చెందిన నాయకులు కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి క్యాన్సల్ చేయడం అన్యాయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రత్యేక చోరువ తీసుకొని అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం దళిత సంఘ నాయకులు మల్లేశం, మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మా ణం చేపడతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ,కమిటీ దళిత సంఘ నాయకులు పాతూరి రాజు,మాట్లాడుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించి అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. దాంతోపాటు మెదక్ పట్టణంలో ఒకటి నుండి రెండు ఎకరాల వరకు అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు కాళీ స్థలాన్ని కేటాయించి అందులో అంబేద్కర్ భవనం నిర్మించి ఇవ్వాలని వారు అన్నారు.

# సైబర్ నేరస్థుడి అరెస్టు



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఆన్ లైన్ బెట్టింగ్ కి అలవాటు పడి, ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి వద్ద కేర్ టేకర్ గా ఉద్యోగంలో చేరి, అతనికే తెలియకుండా అతని అకౌంట్ నుండి సుమారు 11.49 లక్షలు బెట్టింగ్ కు పాల్పడిన వ్యక్తిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలిసులు అరెస్టు చేసినట్లు సి.పి. సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం జిల్లాలోని మధిర మండలంలోని, నిదానపురం గ్రామానికి చెందిన 20 సంరాల గుండా వెంకటేశ్వరరెడ్డి అనే యువకుడు ఖమ్మంలోని ఖమ్మం హెూమ్ కేర్ సర్వీస్ లో కేర్ టేకర్గా ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనికి గత నాలుగైదు సం. నుండి ఆన్లైన్ బెట్టింగ్ కు పాల్పడే వాడు. ఇందులో భాగంగా గత మార్చిలో ఇతను ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి అయిన గాదె కేశవరావు దగ్గర కేర్ టేకర్గా ఉద్యగంలో చేరాడు. నేరస్థుడు అయిన వెంకటేశ్వర్ రెడ్డి ఆన్ లైన్ బెట్టింగ్కి వ్యసనపరుడై అతని యజమాని దగ్గర కేర్ టేకర్గా ఉంటూనే, అతనికి తెలియకుండా అతని ఫోన్ లోని గూగుల్ పే ద్వారా బెట్టింగ్ ఆప్ లలోకి డబ్బులు డిపాజిట్ చేసి, బెట్టింగ్ కు పాల్పడేవాడు. ఈ విధంగా మార్చిలో సుమారు రెండువారాలు వరుసగా సుమారు 11.49 లక్షల డిపాజిట్ చేసి, ఆన్లైన్ బెట్టింగ్ ఆడాడు. ఎవరికి అనుమానం రాకుండా గూగుల్ పే హిస్టరిని మరియు జి మేల్ హిస్టరిని డెలీట్ చేశాడు. సదరు యజమాని కేశవరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయగా సదరు నేరస్థుడుని గుర్తించి, విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకొన్నాడు. నిందితుడుని ఖమ్మం సైబర్ క్రైం కోర్ట్ లో హజరు పరిచినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణిందర్ ని, ఎస్సైలు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలిసు స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సిపి. అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ నేతలు



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని డికెయస్ గార్డెన్ లో సీతంపేట గ్రామానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు మేకల రాజన్న మాదిగ కూతురు చిరంజీవి సౌభాగ్యవతి నవ్య శ్రీనివాస్ మ్యారేజ్ లో పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించిన ఏమ్మేస్పి జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత మంద కుమార్ మాదిగ రాష్ట్ర నేతలు పుట్ట రవి మాదిగ, ఆరెపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు, రేణుకుంట్ల దుర్గ ప్రసాద్ మాదిగ, దార సారయ్య మల్లూరి ఆనందం మాదిగ, పుల్ల శోభన్ మాదిగ, రామంచ సంపత్ మాదిగ, అంబాల కుమార్ మాదిగ,రామంచ మల్లేష్ మాదిగ, రామంచ ప్రభాకర్ జయగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, బోడ సాంబయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత టైంలో బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

మనప్రజాప్రతినిధి//జనగామ: చేర్యాల మున్సిపల్ కమిషనర్, సుంచు నాగేందర్ సోమవారం రోజున చేర్యాల పట్టణంలోని వార్డుల పర్యటనలో భాగంగా గాంధీ చౌరస్తా యందు నిర్మాణంలో ఉన్నటువంటి బ్రిడ్జి పనులను పర్యవేక్షించడం జరిగింది , ఇందులో భాగంగా సంబంధిత కాంట్రాక్టర్ నకు రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని కమిషనర్ నాగేందర్ ఆదేశించారు, అలాగే మొన్న కురిసిన వానలకు సంబంధించి ఏర్పడ్డ పరిస్థితులను, ప్రజల ఇబ్బందులను తెలుసుకుని డీ వాటరింగ్ పంపు ఏర్పాటు చేసి నిలిచిన నీటిని తీసివేయాలని ఆదేశించారు ఈ పర్యటనలో సంబంధిత అధికారులు , ప్రజలు , కాంట్రాక్టర్ పాల్గొనడం జరిగింది.



# బీసీ మహిళకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలి



నడిగూడెం (మన ప్రజాప్రతినిధి దినపత్రిక ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో బీసీ మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో జరిగిన బిసి మహిళ సమాఖ్య కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... జనాభా దామాషా ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులలో బీసీలకు 56% ఇళ్ళు కేటాయించాలని ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యం ఉంటుందని వార్తలు వస్తున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులకు మాత్రమే ఇల్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని అందులో కూడా బీసీ మహిళలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో బిసి విద్యార్థినులకు బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని అన్ని గురుకుల పాఠశాలల్లోనూ గురుకుల కళాశాలలో సిబ్బందిని, బోధ నేతరసిబ్బందిని మహిళలకు మాత్రమే కేటాయించాలని ఆయన వి జ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా బీసీ మహిళా సమాఖ్య నిర్మాణం చేసేందుకు అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సభ్యత్వం చేర్పించి గ్రామ, మండల, నియోజకవర్గం మరియు జిల్లా నిర్మాణ కమిటీలు వేయాలని ఆయన సూచించారు సమావేశానికి మండవ నాగమణి అధ్యక్షత వహించగా, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు కొండా అన్నపూర్ణ యరసాని నాగమణి కే వెంకటమ్మ డి పద్మావతి ఉన్నారు

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

మంగళవారం,మే 20 2025



# చేర్యాల రెవెన్యూ డివిజన్ ప్రకటించాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల:సోమవారం రోజున చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని స్థానిక జేఏసీ చైర్మన్ రామగల పరమేశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీగా అనేక ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోక వడం వల్ల ప్రభుత్వాలపై ప్రజలకు విశ్వాసం లేదని వెంటనే చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేర్యాల అఖిలపక్ష జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది స్థానిక చేర్యాలలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగుల్ల పరమేశ్వర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలోగా చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు గతంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ మినిస్టర్ను ఈ జేఏసీ కలిసిందని అదేవిధంగా అసెంబ్లీ సాక్షిగా చేర్యాల రెవెన్యూ డివిజన్ కేంద్రం పై చర్చ జరిగిన ఇప్పటికీ ప్రకటించకపోవడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు వెంటనే చేర్యాల అను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు , ఎక్స్ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేర్యాల ప్రాంతం పై అవగాహనతో ఉందని కచ్చితంగా చేర్యాల ప్రాంతం రెవెన్యూ డివిజంగా ప్రకటించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు దానికోసం త్వరలో



ఎంపీ గారిని అదేవిధంగా వివిధ శాఖల మంత్రులను ఈ జెఎసి కలుస్తుందని తెలియజేశారు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి , అందే బీరన్న మాట్లాడుతూ అధికార పార్టీతో ఏర్పడిన జేఏసీ అధికార పార్టీని ఒప్పించి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయించాలని ఆయన ప్రధానంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి కొమ్ము నరసింగరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూర్మ ఆగంరెడ్డి,సిపిఐ పార్టీ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరు భూమయ్య, రామగల నరేష్, నీలం సన్నీ, తుమ్మలపల్లి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో గొర్రెల కాపరి మృతి

మన ప్రజా ప్రతినిధి(హుజూర్ నగర్) : హుజూర్ నగర్ మండలం గోపాలపురానికి చెందిన గొర్రెల కాపరి సోమవారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇటీవల కాస్తున్న తీవ్రమైన ఎండలకు తట్టుకోలేక వడదెబ్బ బారిన పడి మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన పొదిల నాగేష్ (40) సోమవారం మరణించాడు. గత రెండు మూడు రోజులుగా తీవ్ర అస్వస్థకి గురైన నాగేష్ సోమవారం ఉదయం హఠాత్తుగా పడిపోవడంతో హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి వైద్యుల సలహా మేరకు సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. అతని మరణం పట్ల



గ్రామ ప్రముఖులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, పశువుల కాపరులు, మేకల కాపరులు సంతాపం వ్యక్తం చేశారు

# పాము కాటుతో యువకుడు మృతి

ప్రజాప్రతినిధి(హుజూర్ నగర్): మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన గుజ్జుల కార్తీక్ రెడ్డి (36) వరికోత మిషన్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం పొలంలో వరి కొస్తుండగా



కోత మిషన్ లో సాంకేతిక సమస్య ఏర్పడింది. దీంతో సమస్య ఏక్కడ ఉందో తెలుసుకుందామని కోత మిషన్ మీద నుంచి క్రిందకు దిగగా సమస్యను పరిశీలిస్తుండగా గుర్తు తెలియని పాము కరించింది. గమనించిన రైతులు హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు మెరుగైన చికిత్స కోసం సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి ,అక్కడినుంచి హైదరాబాదు లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ఆరోగ్య పరిస్తితి విషమించి ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం వేపల సింగారం లో అంత్యక్రియలు చేశారు. కార్తీక్ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరారు.కార్తీక్ రెడ్డి మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులు అర్పించారు

# చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి

మన ప్రజాప్రతినిధి(హుజూర్ నగర్):సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్. సోమవారం శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో కామ్రేడ్ సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సోమయ్య గౌడ్ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అవిశ్రాంత పోరాటయోధుడు స్వాతంత్ర్య సమరాంగణంలో అతడొక సోషలిస్టు భావధార చారిత్రక తెలంగాణ సాయుధ పోరాటానికి నేతృత్వమిచ్చిన మహా నాయకుడు భారత కమ్యూనిస్టు ఉద్యమంలో కాలాన్ని వెంటబెట్టుకు నడిచిన వారిని, జీవితం అణచివేతకు గురవుతున్నప్పుడు హక్కులు నిరాకరించబడుతున్నప్పుడు ధిక్కారమే మార్గమని చూపినవాడు లొంగిపోతే జీవితం లేదని చాటినవాడు ఈ దేశంలో మార్క్సిజమనే నిజాన్ని పొత్తిళ్లకెత్తుకుని మరోవైపు అస్థిత్వవాదాలు,మత రాజకీయాలు,మూక సంస్కృతి,మనువాద భావజాలంలో మనిషి తనను తాను కోల్పోయి మరబొమ్మగా మారుతున్నాన రాజకీయాలు కార్పొరేట్ల కట్టుబానిసలుగా దిగజారిపోయాయిన ఈ నేపథ్యంలో సుందరయ్య జీవితం మనకు కర్తవ్యాన్ని గుర్తుచేస్తుందని ఆయన ఆలోచన,ఆచరణ మనకో అద్భుతమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని వారి ఆశయ సాధనకై కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపై పోరాటం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరెకంటి అంజయ్య ప్రధాన కార్యదర్శి కొమర రాజు కోశాధికారి కంచుపాటి రాంబాబు ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ ఉపతల నరేష్ పెయింటింగ్ వర్కర్స్



యూనియన్ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా దారా శ్యామ్ ఉపతల్ల రామకృష్ణ కస్తాల శాంతయ్య నందిపాటి సైదులు రామాంజనేయులు వెంకటేశ్వర్లు శ్రీను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



మన ప్రజాప్రతినిధి(హుజూర్ నగర్):–మాజీ ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వరావు. మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ హాస్పిటల్స్ నందు చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న షేక్ మోదింబి, కళ్యాణ్ కొడిమెల రాష్ట్ర భారీ నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మేళ్లచెరువు మాజీ ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వర రావు, మరియు పిఏసిఎస్ డైరెక్టర్ షేక్ ఇమామ్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా : మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో జరిగినటువంటి. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మదర్ తెరిసా హైస్కూల్లో 19.సంవత్సరాల తర్వాత పదవ తరగతి చదివిన . పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం షామీర్పేట్ సమ్మర్ గ్రీన్ రిసార్ట్ లో ఘనంగా నిర్వహించారు 19.సంవత్సరాల అనంతరం 22 మంది పూర్వ విద్యార్థులు సెలబ్రేషన్ నిర్వహించగా స్నేహితులందరూ ఒక్కటే చోటు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడం విద్యార్థులు అందరూ అలనాటి తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడం జరిగింది. పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. ఉపాధ్యాయులు నిజమైన ఆసక్తి విద్యార్థులని వాళ్లు ప్రయోజకులైనప్పుడే తమకు సంతోషంగా ఉంటుందన్నారు. మనిషి నిజమైన అభివృద్ధి ఇతరులకు సహాయం. చేసినప్పటికీ పాఠశాల స్నేహం ఎప్పటికీ కలిసి ఉంటుందని కష్టాలలో ఒకరికొకరు సాయం సహకారాలు అందించినప్పుడే బలమైన స్నేహం ఏర్పడుతుందన్నారు. ప్రవేట్ . ఉద్యోగులు వ్యాపారాలు చేస్తే జీవితంలో ఇంత ఎత్తుకు కలిగిన విద్యార్థులు చూస్తే తమకు నిజమైన ఆనందం కలగజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో. గిరి. వంశీ. రవికాంత్ రెడ్డి. అశోక్. శ్రీకాంత్. గోవింద్ రమేష్. కొండలరావు. రవి. విజయలక్ష్మి. సుధారాణి. దీపిక లావణ్య. మీనాక్షి. తదితరులు పాల్గొన్నారు



# అవినీతి అక్రమాలకు నల్లగొండ డీఈఓ

**నల్లగొండ జిల్లా కలెక్టరేట్ నందు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న నల్గొండ డీఈఓ సస్పెండ్ చేయాలని కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా**




మనప్రజాప్రతినిధి//నల్లగొండ జిల్లా, మే19: అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది నల్గొండ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రముఖ ఉపాధ్యాయ సంఘం జిల్లా నేతలతో కలిసి నల్గొండ డీఈఓ అవినీతి బాగోతం నడిపిస్తున్నారు 2025 10వ తరగతి మూల్యాంకనలో డబ్బులు వసూలు చేసి వేరే జిల్లాలకు చెందిన విద్యార్థులకు మార్కులు ఎక్కువ వేయించారు గత నాలుగైదు సంవత్సరాల నుండి ఈ తంతు జరుగుతున్న కూడా నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు అంటే ఈ వ్యవహారంలో అధికారులకు విద్యాశాఖ వారికి కూడా భాగస్వామ్యం ఉందని అర్థమవుతుంది డీ కోడింగ్ లో తన అనుచరులకు డ్యూటీ వేయించుకొని ఏ పేపరు ఎవరికి వెళ్తుందో అని తెలుసుకొని అక్కడ విద్యార్థులతో కుమ్మక్కై డబ్బులు వసూలు చేసి ఎక్కువ మార్కులు వేయించడం జరిగింది ఈ విషయం ప్రముఖ టీచర్స్ యూనియన్ సంఘం నేత జిల్లా విద్యాశాఖ అధికారికి కంప్లైంట్




ఇచ్చినా కూడా ఎటువంటి చర్య తీసుకోలేదు పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో సారు గారి లీలలు చెప్పలేము ఉపాధ్యాయ సంఘ నేతలు ఐదారు సంవత్సరాల నుండి బడికి వెళ్లకుండా దొంగ సంతకాలు పెట్టుకుంటూ డీఈఓ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ బిఈఓ గారితో అంట కాకుతూ ఆఫీసులో ఏ పనైనా నా ద్వారా పోతనే అవుతుంది అని ప్రచారం చేసుకుంటూ లక్షల రూపాయలు సంపాదించుకున్నారు మచ్చుకుమన్న జరిగిన బదిలీలలో గుండ్రంపల్లి ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు వెంకటరెడ్డికి తన స్పోజ్ ఈ జిల్లాలలో లేకున్నా హౌస్ పాయింట్స్ ఇప్పించి బదిలీలో గుద్రంపల్లికి ఇప్పించారు ఈ విషయంలో సదరు ఉపాధ్యాయులు సస్పెండ్ అయ్యారు ఈ నేత చొరవతో డీఈవో మళ్లీ అదే పాఠశాలలో పోస్టింగ్ ఇచ్చి అతనికి ఫేక్ హెచ్ఎం గా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా కూడా ఇచ్చారు ఇలాంటి ఎన్నో పైరవులు చేసుకుంటూ లక్షల సంపాదిస్తున్నారు అదేవిధంగా 2008 2024 డీఎస్సీలో పిల్లలు లేని తన అనుచరుల పాఠశాలలో ఎక్కువ పోస్టింగ్ ఇప్పించుకోవడం జరిగింది ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో జరిగే శిక్షణ కార్యక్రమాలలో క్లర్క్స్ అందరు కూడా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం గారి శిక్షలే ఉండడం గమనార్హం సార్ గారు పనిచేసే ఎంపీపీ ఎస్ కటోరి గూడెం పాఠశాలలో 30 మంది




విద్యార్థులు కూడా లేరు అక్కడ ఇద్దరు ఉపాధ్యాయులతో పాటు ఒక ఉపాధ్యాయుడు డిప్యూటేషన్ లో ఉన్నారు అంటే సారు గారి విధులు వేరే వారు నిర్వహిస్తున్నారు సారుగారు డీఈఓ ఆఫీస్ లో పైరవీలు చేసుకుంటూనారు సదురు ఉపాధ్యాయుడు గూర్చి పత్రికలలో వచ్చినా కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు కావున కలెక్టర్ గారు దయచేసి ఎంక్వయిరీ జరిపించి చర్యలు తీసుకోగలరని మనవి చేయడం జరిగింది చందంపేట మండలం పోలేపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సదురు మహిళ ఎస్జీటీ టీచర్ కోరుకొండ పాఠశాలలో పనిచేసేది ప్రస్తుతం ఆ స్కూలు విద్యార్థులు రాక మూసి వేయబడింది సదర్ టీచర్ను డిప్యూటేషన్ వేయకుండా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టరు సామ్యా నాయక్ అను అతను టీచర్ స్కూల్ కి రాకపోయినా గత సంవత్సరం జూలై నుండి ఈ సంవత్సరం 2025 మార్చి వరకు చివరకు స్కూల్ కి వెళ్లలేదు అయినా కూడా స్కూల్ హెడ్మాస్టర్ జీతం ఇవ్వడం జరిగింది ఈ అంశంపై ఆంధ్రప్రభ పేపర్లో సాక్షాలతో సహా వెలుగులోకి వచ్చింది ఈ అంశంపై మునుగోడు ఎంఈఓ విచారణ జరిపించారు విచారణ డీఈఓ గారు విచారణ అధికారి ఇచ్చినా నివేదిక ప్రకారం సదరు మహిళా టీచర్ ని స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సామ్యా నాయక్ చందంపేట ఎంఈఓ చందర్



గగిలాపురం వేణుమాధవ్ గారు షోకాస్ నోటీసులు జారీ చేయడం జరిగింది తర్వాత 20 రోజులు అయినప్పటికీ చర్యలు లేవు గత ఆరు సంవత్సరాలుగా ఎఫెసీడీవో గా ఉంటూ అనేక అవినీతి అక్రమాలు చేస్తూ ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో కూడా లక్షల రూపాయలు వసూలు చేస్తే ఫెయిల్ అయిన అభ్యర్థులను కూడా పాస్ చేయించడం జరిగింది. కావున వెంటనే ఎంక్వయిరీ వేసి డీఈఓ గారిని మరియు సదురు ఉపాధ్యాయ సంఘం నేతని సస్పెండ్ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో భాగంగా మిర్యాలగూడ పరీక్షా కేంద్రంలో ఒక అభ్యర్థికి బదులు వేరే అభ్యర్థి పరీక్ష రాసిండు ఓపెన్ పరీక్షల్లో అక్రమాలు జరుగుతున్నాయి అని ఆరోపణలు రావడంతోటి స్పందించిన అధికారులు దాడులు నిర్వహిస్తే మిర్యాలగూడ ఒక అభ్యర్థికి బదులు ఒకరు పరీక్ష రాసి దొరికిపోవడం జరిగింది ఆ అభ్యర్థికి పై క్రిమినల్ కేసు బుక్ చేశారు కానీ దీని వెనక వాస్తవాలు డీఈఓ కప్పి పెట్టి బయటికి రాకుండా చేశారు వెలుగులోకి రానివ్వలేదు బాధ్యులైన టీచర్ పై ఎందుకు చర్యలు తీసుకోలేదు డిఇఓ గారు ఒక ఒక ఉపాధ్యాయుని ఏజెంట్గా పెట్టుకుని లక్షల రూపాయలు వసూలు చేసిండు కావున వెంటనే డిఓ గారిని సస్పెండ్ చేయాలి ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సింగం లక్ష్మీనారాయణ ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు సైదా నాయక్ మిర్యాలగూడ జిల్లా కన్వీనర్ అల్లం పెల్లి కొండన్న జిల్లా కో కన్వీనర్ వినోద్ చారి జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి సూర్య నవీన్ శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ ప్రవర్తనపై ప్రజల ఆందోళన...?

మొదటి పేజీ తరువాయి

పనినైనా ఇట్టే చేసేస్తారు అని రూరల్ సబ్ రిజిస్టర్ కి అక్రమ వసూళ్ళ లో పి ఎచ్ డి చేసినట్లుగా అవార్డు ఇవ్వవచ్చు అని స్థానికులలో గుసగుసలు.ఇండ్లు, భవనాలు, భూముల రిజిస్ట్రేషన్‌ను అనుసరించి క్రయ, విక్రయదారుల నుండి నేరుగా సబ్ రిజిస్ట్రార్ డబ్బులు వసూలు చేయకుండా డాక్యుమెంట్ రైటర్ల ద్వారే వసూళ్ల దందాకు తెర లేపినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారం ఇలా ఉంటే, అక్రమ రిజిస్ట్రేషన్లు, తప్పుడు డాక్యుమెంట్స్, రియల్ ఎస్టేట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల కూడా ఇక్కడి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇలా అక్రమ వసూళ్లు చేస్తున్న రిజిస్టర్ తగిన చర్యలు తీసుకోవాలి అని ఖమ్మం రూరల్ ప్రజలు కోరుకుంటున్నారు... అతి త్వరలో మీ ముందుకు మరో ఎపిసోడ్ తో




# ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

## -ఘనంగా ముగిసిన నవగ్రహ శివపంచాయతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు
## -హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం

మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి ( న్యూస్ బ్యూరో): హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని, ముఖ్యంగా మహిళలపై మరీమరీ ఉందని వేద పండితులు మనోహర శర్మ సూచించారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం జంగాపల్లి గ్రామంలో ఘనంగా నవగ్రహ శివపంచాయతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు మూడు రోజుల పాటు జరిగాయి. చివరి రోజైన సోమవారం విగ్రహ ప్రతిష్టాపనలతో పాటు పూర్ణాహుతి హోమం, శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు మనోహర శర్మ భక్తులకు హిందూ ధర్మం విశిష్టతను వివరించారు. ఆడపిల్లలు, మహిళలు సాంప్రదాయ దుస్తులను వేసుకొని సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. జంగాపల్లి లో పురాతన ఆలయాన్ని పునరుద్ధరించుకోవడం శుభపరిణామమని చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు





# ఇంటర్ పరీక్షల నిర్వహణలో జాగ్రత్తలు అవసరం




మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: –డీఐఈఓ రవీందర్ రెడ్డి గురువారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణలో తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే రవీందర్ రెడ్డి సూచించారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ – నిబంధనల అంశంపై సోమవారం నాడు సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, స్క్వాడ్ బృందాలు, కస్టోడియన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్చిలో జరిగిన వార్షిక పరీక్షలు మొదటి, రెండో సంవత్సర విద్యార్థులకు రోజు విడిచి రోజు ఉండేవన్నారు. ప్రస్తుతం సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం పూట మొదటి సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం పూట రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఉంటాయన్నారు. ప్రస్తుతం ఎండాకాలం కనుక విద్యార్థులకు తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసే వైద్య శిబిరాల్లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఎక్కువగా అందుబాటులో ఉండేలా సంబంధిత వైద్య సిబ్బందికి సూచించాలన్నారు. ఈ సప్లిమెంటరీ పరీక్షల్లో ఆదివారం కూడా పరీక్ష ఉంటుందన్న విషయాన్ని విద్యార్థులు గుర్తుంచుకునేలా తగిన సూచనలు చేయాలన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం షిఫ్ట్ లో విద్యార్థులు రాసిన పరీక్షల జవాబు పత్రాలను పోలీసు స్టేషన్ లో భద్రపరిచే విషయం తెలిసినప్పటికీ, ఈసారి ఆదివారం కూడా పరీక్ష ఉన్నందున ఆ రెండు షిఫ్టుల జవాబు పత్రాలను కూడా పోలీస్ స్టేషన్ లో భద్రపరచాలని సూచించారు. సోమవారం నాడు శనివారం నాటి మధ్యాహ్నం షిఫ్ట్ జవాబు పత్రాలు, ఆదివారం నాటి రెండు షిఫ్టుల జవాబు పత్రాలు, సోమవారం నాటి ఉదయం పూట జవాబు పత్రాలతో కలిపి మొత్తం నాలుగు షిఫ్టుల జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ ద్వారా %ణ=ణజ% కి పంపించాలని తెలిపారు. ఏ రోజుకు ఆ రోజు జవాబు పత్రాల పార్సిల్ బండిల్స్ ను జాగ్రత్తగా గమనించుకొని, పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో డి ఈ సి మెంబర్లు జ్యోతి, దేవయ్య మాట్లాడారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా, సరిపడినన్ని ప్రశ్నాపత్రాల కేటాయింపు విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమానికి పలు కళాశాలల ప్రిన్సిపాల్స్ హాజరైనారు.



# 4వ మహాసభ




మనప్రజాప్రతినిధి//ఘట్కేసర్:సి.పి.ఐ పార్టీ ఘట్కేసర్ మండల నాలుగవ మహాసభ. భారత కమ్యూనిస్టు పార్టీ ఘట్కేసర్ మండల నాలుగో మహాసభ.కే యల్.మహేంద్ర నగర్ వికలాంగుల కాలనీ దగ్గర. ఘట్కేసర్ మండల సి పి ఐ కార్యదర్శి.లొట్టి ఈశ్వర్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథులుగా సి పి ఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్ రెడ్డి. జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్రావు. ఏఐటియుసి రాష్ట్ర నాయకులు కల్లూరు జయచంద్ర. మరియు బహుజన పరిరక్షణ సమితి అధ్యక్షులు దాసరియోబు. పాల్గొన్నారు. ఈ సమావేశంలో కామ్రేడ్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కారం కోసం మీరు చేస్తున్న పోరాటాలు బాగున్నాయంటూ పార్టీ మరియు ప్రజా సంఘాలను బలోపేతం చేయాలన్నారు. నిర్మాణపరంగా సిపిఐ పార్టీని బలోపేతం చేయాలని. నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి ఆ సమస్యలపై ఉద్యమాలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఘట్కేసర్ మండల కార్యదర్శిగా లొట్టి ఈశ్వర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సహాయ కార్యదర్శిగా సయ్యద్ ఖదిర్. మరియు 16 మంది మండల కౌన్సిల్లు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి పండు బృందం.ఎస్.కె అన్వర్ పాషా. కృష్ణయ్య. చౌదరి. యాదగిరి. సోమన్న. మురళి. యాదయ్య. విజయ కుమారి. లక్ష్మి. సత్యనారాయణ. సరిత. శ్యామ్. పద్మ. ధనుంజయులు. ప్రజలు సిపిఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.